APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 61 బుధవారం 18 2026 పేజీలు 8 వెల- 5 రూ



మోదీ సమర్థుడైన నాయకుడంటూ ట్రంప్ కితాబు



2లో

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు

ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను అంగీకరించబోమని స్పష్టీకరణ
విద్యావ్యవస్థలో మార్పులకు ముందు అన్ని వర్గాలతో సంప్రదింపులు జరపాలని డిమాండ్
మేధావులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని సూచన
డ్రాప్ అవుట్లపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కల్లో తప్పులున్నాయని విమర్శ
పరిపాలనా సంస్కరణలను విద్యా సంస్కరణలుగా భావించొద్దని హితవు

8లో



తెలంగాణలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా అమలు

- ప్రతి కుటుంబానికి జీవిత బీమా భరోసా కల్పించాలని సీఎం ఆదేశాలు
- ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు
- ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచన
- ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా కొనసాగింపు
- అర్హులైన ఒక్క లబ్ధిదారుడినీ తొలగించొద్దని అధికారులకు స్పష్టం
- నవంబర్ 19న సిద్ధిపేట సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల విడుదల
- అదే సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ఆదేశం
- గ్రామస్థాయిలో బీమా దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచన
- చీరల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- . బీమా, చీరల పంపిణీపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్కు ఆదేశం



హైదరాబాద్, **నీలగిరి వార్త**

తెలంగాణలో కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావలని సూచించారు. మంగళవారం సచివాలయంలో ఇందిరమ్మ బీమాపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే రూ.2 లక్షల జీవిత బీమాను రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడినీ తొలగించొద్దని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నవంబర్ 19వ తేదీన సిద్ధిపేట సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో బీమా దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. చీరల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. బీమా, చీరల పంపిణీ అంశంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు హేమంత్

- కర్నూలు జీజీహెచ్లో నాలుగు రోజులుగా చికిత్స
- హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడిందన్న వైద్యులు
- కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స
- సాధారణ స్థితికి చేరుకున్న బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు

8లో

సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఏదీ?

- తెలంగాణ గుండెల్లో ఉంటే ఆత్మకథలో ఎందుకు చోటు కల్పించలేదు?
- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మేనని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి
- తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదు.. ప్రజల పోరాట ఫలితం
- తెలంగాణ ఉద్యమ చరిత్రను విస్మరించడంపై కేటీఆర్ తీవ్ర ప్రశ్నలు
- తెలంగాణ సాధన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



హైదరాబాద్, **నీలగిరి వార్త**

సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే.. ఆమె ఆత్మకథ (బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు

. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మేనని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదు.. తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని స్పష్టం చేశారు.కాగా, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు నిర్వహించిన పాదయాత్ర (ఫుట్ మార్చ్)కు 15 ఏళ్లు పూర్తయ్యిందని తెలిపారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు చేపట్టిన ఆరు రోజుల పాదయాత్ర తనకు గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు

- -యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
- -వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం
- -ప్రస్తుత ప్రపంచానికి శాంతి, స్థిరత్వం ఎంతో అవసరం
- -ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, **నీలగిరి వార్త**

భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.

భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు.

2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేం దుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్షిప్లు అందించామని పేర్కొన్నారు.

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామంటే ఊరుకోం..

రేవంత్ లెక్కలు తప్పంటూ కవిత విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 17: రాష్ట్రంలో ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఒంటెత్తు పోకడలతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఒప్పుకోమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయంపై మేధావులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యావేత్తలతో చర్చలు జరపాలని తెలిపారు. డ్రాప్ అవుట్స్ పేరుతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలు తప్పని చెప్పుకొచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ను ఎడ్యుకేషనల్ రిఫార్మ్స్‌గా భావించొద్దని హితవుపలికారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకించటం లేదని.. కానీ ఈ మార్పు జరగాలంటే 3 నుంచి 10 ఏళ్ల సమయం ప్రాసెస్ జరగాలని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యావిధానంలో మార్పు చేస్తున్నప్పుడు కచ్చితంగా స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడాలని కవిత అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అడిగితే ఎదురుదాడి చేసే పరిస్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. పది తరగతి తర్వాత ఇంటర్‌కు వెళ్తున్న వారిలో 10లో ఆరుగురు మాత్రమే ఉంటున్నారని చెబుతున్నారని.. కానీ అది గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థుల లెక్కలు అయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. పూర్తిగా ఓవరాల్‌గా చూస్తే మాత్రం డ్రాప్ అవుట్స్ లెక్క 16 శాతంగానే ఉందని చెప్పుకొచ్చారు.

గవర్నమెంట్‌లో పదో తరగతి చదివిన విద్యార్థులు కూడా ఆ తర్వాత ప్రైవేట్‌లోనో, ఇతర కోర్సుల్లోనో చేరుతున్నారని కవిత అన్నారు. నిజానికి అలా జరిగితే కూడా గవర్నమెంట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్లు ఎక్కువగా ఉంటే అది ప్రభుత్వం తప్పే అని తెలిపారు. డ్రాప్ అవుట్లకు సంబంధించి చాలా కారణాలున్నాయని.. నీతి ఆయోగ్ కూడా చాలా కారణాలు చెప్పిందన్నారు. ముఖ్యంగా డబ్బులు లేకపోవటమే మొదటి కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని పరిస్థితి కూడా కారణమే అని చెప్పుకొచ్చారు.

డ్రాప్ అవుట్లలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే ఉంటున్నారని.. ఈ పరిస్థితిని నివారించేందుకు గుజరాత్‌లో నమో లక్ష్మి అనే పథకాన్ని అమలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ చీఫ్ అన్నారు. డైరెక్ట్‌గా డ్రాప్ అవుట్ అవుతున్న విద్యార్థుల ఖాతాల్లోకే ఏటా రూ.928 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా అక్కడ డ్రాప్ అవుట్లలో 16 శాతం తగ్గిందన్నారు. తెలంగాణలో కూడా అలాంటి పథకాన్ని అమలు చేస్తే డ్రాప్ అవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లే విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువగా విద్యార్థినిలే ఉంటున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. కానీ ఆయన లెక్కలు తప్పన్నారు. 10 నుంచి ఇంటర్‌కు వెళ్తున్న ఆడవాళ్ల సంఖ్య 77.4 శాతంగా ఉంటే మగవాళ్ల సంఖ్య 68.4 శాతంగా ఉందని తెలిపారు. అబ్బాయిలే 51 శాతం ఫెయిల్ అవుతున్నారని... గంజాయి తీసుకోవటం, చదువును నిర్లక్ష్యం చేయటం కారణంగా ఈ పరిస్థితి ఉందని కవిత పేర్కొన్నారు.

ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..?



ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు తండ్రి వయసున్న చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్ అంటారా..? అని ప్రశ్నించారు. ఆత్మీయ బంధాలకు అడ్డమైన సంబంధాలు అంటగడతా రా..? అని నిలదీశారు. ఇది వావివరసలు తెలిసినోడు చేసే పనేనా..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమాజంపట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా..? అని మండిపడ్డారు. మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలేనా అంటూ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

క్షి పత్రికలో తనపై రాసిన కథనాన్ని తప్పుపడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పెళ్లి పిలుపులోనూ రాజకీయ కోణం వెదుకుతారా అని షర్మిల మండిపడ్డారు. నాడు తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ ఆహ్వానించారని, అంటే వైఎస్ కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా..? అని ప్రశ్నించారు. ఆడబిడ్డలపై నిందలు వేయడమే జగన్ పత్రిక విధానమా..? అని మండిపడ్డారు. ఇది వైసీపీ అండ్ కో నీచపు బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి పరాకాష్ట అని అన్నారు.

ఇలాంటి రాతలకు సంజాయిషీ జగన్ ఇస్తారా.. సాక్షితో ఇప్పిస్తారా..? అని షర్మిల ప్రశ్నించారు. సాక్షి దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరమని విమర్శించారు. తనకు, తన కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననమని అభివర్ణించారు. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రికలో ఇలాంటి చెట్టాపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు..? అని నిలదీశారు. ఆత్మీయ బంధాలకు తప్పుడు అర్థాలు వెతుకుతున్నారంటే మీ ఆలోచనా విధానం ఎంత కలుషితమైందో అర్థమవుతోందని ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

మోదీ సమర్థుడైన నాయకుడంటూ ట్రంప్ కితాబు

- మనీలాలో ఆసియాన్ సమావేశాల సందర్భంగా ప్రశంసలులిలి
- క్వాడ్ కూటమి విజయవంతమైన భాగస్వామ్యమన్న అమెరికా అధ్యక్షుడు
- భారత్, అమెరికా, జపాన్ మధ్య మరింత బలపడనున్న బంధంలిలి
- రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిపై మూడు దేశాల ప్రత్యేక దృష్టిలిలి
- జపాన్ ప్రధాని కూడా టఫ్ అంటూ ట్రంప్ వ్యాఖ్యలులిలి
- ఆసియా పర్యటనలో భాగంగా చైనాలోనూ ట్రంప్ పర్యటనలిలి



అమెరికా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ చాలా టఫ్ అని, సమర్థుడైన నాయకుడని కితాబునిచ్చారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరుగుతున్న 23వ ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ట్రంప్ అక్కడ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఆసియాన్ సమావేశాల నేపథ్యంలో క్వాడ్ దేశాల కూటమి నేతలైన భారత ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథొనీ ఆల్బనీస్, జపాన్ ప్రధాని టకాయిచీతో కలిసి ట్రంప్ మరో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఫొటో దిగే సమయంలో మోదీ చాలా టఫ్ అని కామెంట్ చేశారు.

ఆ తరువాత జపాన్ ప్రధాని వైపు చూస్తూ ఆమె ఇంకా టఫ్ అని అన్నారు.

ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ క్వాడ్ కూటమి ప్రపంచంలో అత్యంత విజయవంతమైన భాగస్వామ్యాల్లో ఒకటని అన్నారు. క్వాడ్ కూటమి దేశాలైన భారత్, అమెరికా, జపాన్ రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. 'మాకు కావాల్సినవి మేము 10 నెలల్లో సమకూర్చుకోగలము. రేర్ ఎర్త్ ఖనిజాలను భారీ స్థాయిలో ఉత్పత్తి చేసుకుంటున్నాము. జపాన్, ఇండియా.. ఇలా మేమంతా ముందువరుసలోనే ఉన్నాము' అని అన్నారు.ప్రస్తుతం మూడు రోజుల ఆసియా పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ తరువాత చైనాలో కూడా పర్యటిస్తారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం అవుతారు. ఈ పర్యటనలో ఉత్తరకొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఇక ఆసియాన్ సమావేశాల్లో పాల్గొనేందుకు భారత ప్రధాని మోదీ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. నవంబర్ 15న ప్రారంభమైన ఆసియాన్ వార్షిక సమావేశాలు నేటితో ముగుస్తాయి.

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం

- కోర్టు ధిక్కరణ కేసులో సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం
- ఇకపై గడువు పొడిగించేది లేదని ధర్మాసనం స్పష్టీకరణ
- చివరిసారిగా మూడు వారాల గడువు ఇచ్చిన న్యాయస్థానం
- గడువులోగా సమాధానాలు ఇవ్వకపోతే వాదనల హక్కు కోల్పోతారని హెచ్చరిక
- మాజీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు మనీష్ సిసోడియాకు కోర్టు హెచ్చరిక
- ఢిల్లీ మద్యం విధానం కేసులో ట్రయల్ కోర్టు తీర్పుపై సీబీఐ అప్పీల్
- నిందితులను నిర్దోషులుగా విడుదల చేయడాన్ని సవాలు చేసిన సీబీఐ
- జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ నుంచి తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్
- సిసోడియా సహా పలువురు ఆప్ నేతల నుంచి అభ్యర్థనలు
- న్యాయమూర్తి తప్పుకోవాలన్న విజ్ఞప్తులను తిరస్కరించిన హైకోర్టు
- న్యాయమూర్తి ఎదుట హాజరుకాబోమంటూ నేతల లేఖలు

ఢిల్లీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పార్టీ నేతలపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఇప్పటివరకు సమాధానాలు దాఖలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై గడువు పొడిగించేది లేదని స్పష్టం చేస్తూ.. చివరిసారిగా మూడు వారాల సమయం ఇచ్చింది. ఈలోగా సమాధానాలు సమర్పించకపోతే తమ వాదనలు వినిపించే హక్కును కోల్పోతారని హెచ్చరించింది

ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితర నిందితులను ట్రయల్ కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్న సమయంలో.. కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె విచారణ నుంచి తప్పుకోవాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే న్యాయమూర్తి ఆ అభ్యర్థనలను తిరస్కరించారు. దీంతో కేజ్రీవాల్, సిసోడియా తదితరులు ఆమె ఎదుట వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా హాజరుకాబోమని లేఖలు రాశారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోల నేపథ్యంలో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభమయ్యాయి .ఈ కోర్టు ధిక్కరణ వ్యవహారంలో అరవింద్ కేజ్రీవాల్ తో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సంజయ్ సింగ్, దుర్గేశ్ పాఠక్, వినయ్ మిశ్రా, దేవేష్ విశ్వకర్మ తదితరులు ఉన్నారు. ఈ రోజు (మంగళవారం) ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ అరుణ్ భరద్వాజ్‌లతో కూడిన



ధర్మాసనం ఆప్ నేతల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కేసుకు సంబంధించిన పత్రాలు అందలేదని నేతల తరఫు న్యాయవాదులు చెప్పారు. అయితే రిజిస్ట్రీ నుంచి అందిన నివేదిక ప్రకారం అవసరమైన పత్రాల పంపిణీ పూర్తయిందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా న్యాయస్థానం.. 'మమ్మల్ని ఆటపట్టిస్తున్నారా? ఇకపై మీకు సమయం ఇవ్వబోం. ఇప్పుడే సమాధానాలు దాఖలు చేయండి. లేకపోతే ఆ హక్కును మూసివేస్తాం' అంటూ తీవ్రంగా హెచ్చరించింది.

పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు హేమంత్

బుధవారం ఉదయం డిశ్చార్జ్‌కు వైద్యుల నిర్ణయం..

- కోర్టు ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు
- బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్
- వైద్య నివేదికను న్యాయమూర్తికి సమర్పించనున్న పోలీసులు
- న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం తదుపరి చర్యలు
- డిశ్చార్జ్ తర్వాత హేమంత్‌ను అనంతపురానికి తరలించేందుకు ఏర్పాట్లు
- హేమంత్ ఆరోగ్య పరిస్థితిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ వెల్లడి





కర్నూలు, నవంబర్ 17:
రాప్తాడు కేసులో నిందితుడిగా ఉన్న హేమంత్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది. గత నాలుగు రోజులుగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న అతడు ప్రస్తుతం కోలుకున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు హేమంత్‌కు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయనున్నట్లు ప్రకటించారు.

వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో చికిత్స

హేమంత్‌కు కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగాలకు చెందిన వైద్య నిపుణుల బృందం చికిత్స అందించింది. వివిధ విభాగాల వైద్యులు ఎప్పటికప్పుడు అతడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించారు. చికిత్స సమయంలో బీపీ, పల్స్‌తో పాటు ఈసీజీ పరీక్షలు నిర్వహించగా నివేదికలన్నీ సాధారణ స్థాయిలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.
నిందితుడు హేమంత్ ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో ఇక ఆసుపత్రిలో చికిత్స కొనసాగించాల్సిన అవసరం లేదని వైద్యులు భావించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు.

అనంతపురానికి తరలింపు

హేమంత్ డిశ్చార్జ్‌కు సంబంధించిన వైద్య నివేదికను పోలీసులు న్యాయమూర్తికి సమర్పించనున్నారు. న్యాయస్థానానికి నివేదిక అందించిన అనంతరం కోర్టు ఆదేశాలు, నిబంధనల ప్రకారం నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.

ఈ పరిణా మంతో రాప్తాడు కేసులో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.

ప్రభుత్వ కార్యక్రమంలో ఎంపీకి అవమానం..?

అయ్యప్ప మాలలో ఉన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణను అడ్డుకున్న శ్రీధర్‌బాబు వర్గీయులు!

మంత్రి ఆదేశాలతోనే అడ్డంకులు సృష్టించారా?



రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారిన ఘటన..

నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 17: ప్రభుత్వ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు అవమానం ఎదురైందనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎంపీ వంశీకృష్ణను, మంత్రి శ్రీధర్‌బాబు వర్గీయులుగా ప్రచారం లో ఉన్న కొందరు అడ్డుకున్నట్లు సమాచారం. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అయ్యప్ప మాలధారణలో ఉన్న ఎంపీ వంశీకృష్ణ ప్రభుత్వ కార్యక్రమానికి హాజరై సుమారు రెండు గంటల పాటు వేచి ఉన్నప్పటికీ, కార్యక్ర మానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ హాజరుకాలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధిగా ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చిన ఎంపీకి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎంపీ పర్యటనకు ఆటంకాలు కలిగించడం వెనుక మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలు ఉన్నాయా? లేక స్థానిక రాజకీయ విభేదాల కారణంగానే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ కార్యక్రమంలో ఎంపీని అడ్డుకున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తుండగా, అసలు అక్కడ ఏం జరిగింది? ఈ ఘటనపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారు? ఎంపీకి ఎదురైన పరిస్థితులపై వివరణ ఇస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై లేదా? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చకు వస్తున్నాయి.

సగం సీజన్ ముగిసినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా?

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



కరీంనగర్ ప్రతినిధి నిలగిరి వార్త కరీంనగర్ జిల్లాలో సగం పైగా వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంపై బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల కు నేటికీ రైస్ మిల్లులను కేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆయన ధ్వజమెత్తారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు లేకపోవడంతో రైతుల నిస్సహాయతను మధ్య దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర (మీస్రా) కంటే క్వింటాలుకు రెండు నుంచి మూడు వందల రూపాయల తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు.తక్షణం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకునివిధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్.వి. అర్జున్



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త హుజురాబాద్ : మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు 89వ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వి. అర్జున్ మంగళవారం ఆయనకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.హుజురాబాద్ నుంచి హనుమకొండ రోడ్డులోని కెప్టెన్ నివాసానికి వెళ్లిన ఎల్.వి. అర్జున్, ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎల్.వి. అర్జున్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఆ తర్వాత రాజ్యసభ సభ్యుడిగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు తెలంగాణ సమాజానికి, హుజురాబాద్, జిల్లా ప్రాంత అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయాల్లో నిబద్ధతకు, విలువలకు ఆయన నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా జీవితంలో ఆయన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ ఫోర్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు..!!

యాసంగిలో వరి సాగుకు అనుమతి లేదు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు.

నీటి లభ్యత తక్కువ.. భూగర్భ జలాల మట్టాలు తగ్గుముఖం

ఒక ఎకరం వరికి వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చు..

ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

-- కలెక్టర్ కోయ శ్రీహర్ష..



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 17:యాసంగి పంటల సాగు ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఈ సీజన్‌లో వరి సాగు చేపట్టేందుకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగు వైపు మళ్లేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి సాగు ప్రణాళికపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుత పరిస్థి తుల్లో వరి సాగుకు అవసరమైన నీటి లభ్యత లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు వరి సాగు చేపట్టకుండా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిం చాలని సూచించారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ పడిపోతున్నాయని, ఎస్ఆర్ఎస్‌పీలో సైతం నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీరు కేవలం తాగునీటి అవసరాలకే సరిపోతుందని, సాగునీటిని విడుదల చేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పరంగా కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

మొక్కజొన్న సాగుతో నీటి ఆదా..

వరి పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నతో పాటు ఇతర ఆరుతడి పంటల సాగును రైతులు చేపట్టేలా అధికారులు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

సబ్సిడీ విత్తనాలు ముందస్తుగా అందించాలి..

ఆరుతడి పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా రైతులు ఏయే పంటలు సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారనే వివరాలను సేకరించాలని, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలపై రైతులకు సూచనలు చేయాలని తెలిపారు.యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తూ, నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ వ్యాఖ్యలపై కరీంనగర్ బీజేపీ ఆగ్రహం - పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు

జియాకోమో ఫిలిటెక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త హైదరాబాద్‌లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2026'లో(విదేశీ రాజకీయ ప్రతినిధి) పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ సెక్రటరీ జనరల్ జీయాకోమో ఫిలిటెక్ చేసిన రాజకీయ ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం చేస్తూ , విదేశీ ప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా భారత్ సమ్మిట్ లో ఇటలీ విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ ప్రసంగిస్తూ బహిరంగంగా "ఓట్ చోర్, గద్దీ చోద్" అనే రాజకీయ నినాదాన్ని లేవనెత్తి, దానిని ఇంగ్లీషులో "ఓటు దొంగ, నీ సీటును వదిలి వెళ్ళు" (ఎశీవ్ ఫ్త్రఅవట, శ్రీముజవ ఎశీబతీ ంమ్) అని అనువదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.భారత భూభాగంలో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాజకీయ సంస్థకు చెందిన సీనియర్ బాధ్యుడు భారత దేశ అంతర్గత రాజకీయ చర్చల్లో జోక్యం చేసుకోవడంపై సరికాదని, జియాకోమో ఫిలిటెక్ కాన్ఫరెన్స్ వీసా, బిజినెస్ వీసా, టూరిస్ట్ వీసానా లేదా ఏ ఇతర కేటగిరీ వీసాపై భారత్‌లోకి ప్రవేశించారనేది నిగ్గుతేల్చాలని కోరారు. సమ్మిట్‌లో ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాలు ఆ వీసా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని తేలాలని డిమాండ్ చేశారు.'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనపై విచారణ జరిపి, ఈ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించిన, కుట్ర పన్నిన లేదా సహకరించిన సదస్సు నిర్వాహకులు, స్పాన్సర్లు, సమన్వయకర్తలు బాధ్యులపై తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.. సిపిని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు. గుజ్జ శ్రీనివాసరావు , మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు , నరసింహ రాజు, కోల అశోక్ , పుప్పాల రఘు బిజెపి కిసాన్ మోర్చా , బీజేవైఎం , ఎస్టి , మైనార్టీ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , సంఘ నరేష్ , రమావత్ శ్రీనివాస్ నాయక్ , సమీ పర్వేజ్ , సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ తదితరులు ఉన్నారు.

మండల టాపర్‌కు రూ.10 వేల ఆర్థిక ప్రోత్సాహకం..!

పదో తరగతి విద్యార్థి మహ్మద్ షాహిద్‌కు రూ.10,000 చెక్కు పంపిణీ. ఎ

విద్యార్థిని అభినందించిన సర్పంచ్ అంగోతు రవికుమార్ నాయక్..



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 17: అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మహ్మద్ షాహిద్ పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటుకున్నాడు. విద్యార్థి సాధించిన విజయాన్ని గుర్తించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, చదువుకో తెలంగాణ మిషన్ సంయుక్త సౌజన్యంతో అతడి భవిష్యత్తు విద్యాభ్యాసానికి ఆర్థిక చేయూత అందించారు. ఈ మేరకు రూ.10,000 (పది వేల రూపాయల) చెక్కును విద్యార్థి మహ్మద్ షాహిద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంగోతు రవికుమార్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉషా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గోదావరిఖని శాఖ మేనేజర్ మల్లెతుల శ్రీనివాస్, యూనిట్ మేనేజర్ సాధనాల వి.ఎస్. మణికంఠ, సలహాదారులు కాశి జయంతి, మంజుల, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి మహ్మద్ షాహిద్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఆకాంక్షించారు.

రవి కుమార్ సేవలు ఆదర్శప్రాయం - జిఎం రాధాకృష్ణ..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : సింగరేణి కార్పొరేట్ జనరల్ మేనేజర్ రవికుమార్ ఈ నెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఘనంగా సన్మానించారు. మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వేదికగా అధికారుల ఆధ్వర్యంలో వీడ్కోలు సభను నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొని సింగరేణి సంస్థకు రవికుమార్ అందించిన సుదీర్ఘ, విశిష్ట సేవలను కొనియాడారు. రవి కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో, ముఖ్యంగా రక్షణతో కూడిన ఉత్పత్తితో పాటు బొగ్గు నాణ్యత (క్వాలిటీ) ప్రమాణాలను పెంపొందించడంలో రవి కుమార్ చూపిన శ్రద్ధ ఎంతో గణనీయమని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా, పూర్తి నిబద్ధతతో పనిచేసి సంస్థ ప్రగతికి ఆయన విశేష తోడ్పాటు అందించారని అభినందించారు. ఈ వీడ్కోలు సమావేశంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏ.జి.ఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం కిరణ్ కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మురళి, డీజీఎం సివిల్ మదీనా భాష, డీజీఎం సర్వే భూక్య దేశాయ్, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

అర్హులైన మున్నూరు కాపు విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర కోర్సుల్లో 80 శాతం మార్కులు సాధించిన మున్నూరు కాపు సామాజిక వర్గం విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు మిట్ట లచ్చన్న, ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి అన్నారు. మందమర్రి ప్రెస్ క్లబ్ వేదికగా మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పలు వివరాలను వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు డిసెంబర్ 5వ తేదీలోపు సంబంధిత దరఖాస్తులను పూర్తి చేసి మందమర్రి పట్టణ సంఘం ప్రతినిధులకు అందజేయాలని కోరారు. దరఖాస్తులను కాచిగూడ లోని మున్నూరు కాపు మహాసభ కార్యాలయానికి పంపించి, అర్హులైన విద్యార్థులందరికీ ప్రోత్సాహకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా మున్నూరు కాపు నాయకులు స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు దరఖాస్తులు అందించాలని విజ్ఞప్తి చేశారు. గతంలోనూ జిల్లా వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు యువ నాయకులు సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9247738099, 7013457134, 8978572223 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు రాకం సంతోష్, యూత్ అధ్యక్షుడు తోట సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గి సత్తయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, మాసాడి శ్రీరాములు, పట్టణ నాయకులు బట్టు రాజ్‌కుమార్, జాడ క్రాంతి కుమార్, బద్రి సతీష్, నారా లింగయ్య, సాతిని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్ మోడల్ స్కూల్‌లో పారిశుద్ధ్య పనులు..!



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 17: 29వ డివిజన్ పరిధిలోని లింగాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను మంగళవారం తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ అంగోతు శ్రీనివాస్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి దృష్టికి తీసుకెళ్లారు. ప్రిన్సిపాల్ విజ్ఞప్తిపై స్పందించిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి స్వయంగా దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ పిచ్చి మొక్కలు, పొదలను తొలగింపజేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల సమస్యపై స్పందించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవికి ప్రిన్సిపాల్ అంగోతు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

అత్యవసర ప్రసూతి శస్త్రచికిత్సల్లో రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి సక్సెస్..!!

ఇద్దరు అధిక ప్రమాద గర్భిణులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు.. తల్లులు, శిశువులు క్షేమం..

సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి గర్భిణులను కాపాడిన వైద్య బృందం..

నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 17: రామగుండం: ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) రామగుండంలో అత్యవసర ప్రసూతి వైద్య సేవలు మరోసారి సత్ఫలితాలను అందించాయి. ఇద్దరు అధిక ప్రమాద గర్భిణులకు వైద్యులు అత్యవసర శస్త్రచికిత్సలు నిర్వహించి విజయవంతంగా ప్రసవాలు చేయించారు. తల్లులు, నవజాత శిశువులు ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అమీనా (భర్త ఫజిల్) ప్రస్తుతం మంచిర్యాలలో నివాసం ఉంటూ అక్కడి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణీ పరీక్షలు చేయించుకుంటున్నారు. సుమారు ఏడు నెలల గర్భధారణ సమయంలో ఆమెకు తీవ్రమైన రక్తస్రావం జరిగే ప్రమాదం ఉన్న మేజర్ డిగ్రీ ప్లాసెంటా ప్రీవియా సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే వరంగల్‌లో చికిత్స పొందేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఆసక్తి చూపకపోవడంతో రక్తస్రావం సమస్యతో రామగుండం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి చేరుకున్నారు. వెంటనే స్పందించిన ఆసుపత్రి వైద్యులు ఆమెను అత్యవసరంగా చేర్చుకుని అవసరమైన రక్తమార్పిడులు అందించారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణుల బృందం అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి తల్లీబిడ్డను క్షేమంగా కాపాడారు.అదేవిధంగా అదే రోజు మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో మరో అధిక ప్రమాద గర్భిణి అఖిల (భర్త ఆకాష్) ఆసుపత్రిలో చేరగా, వైద్య బృందం ఆమెకు కూడా విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించింది. తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం మరో ఇద్దరు అధిక ప్రమాద గర్భిణులు ఆసుపత్రిలోని గర్భిణుల వార్డులో వైద్యుల నిరంతర పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. వారికి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ సమయానికి స్పందించి అధిక ప్రమాద గర్భిణులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం రామగుండం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ప్రసూతి అత్యవసర వైద్య సేవలకు



నిదర్శనంగా నిలుస్తోంది. వైద్యులు, నర్సింగ్ అధికారులు, సహాయక సిబ్బంది సమన్వయంతో చేసిన కృషిని ఆసుపత్రి వర్గాలు అభినందించాయి. గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు, అత్యవసర ప్రసూతి చికిత్సలు అందించేందుకు ఆసుపత్రి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

పింఛన్ పత్రాలను పంపిణీ చేసిన మంత్రి వివేకానంద..






నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.వి.ఆర్ గార్డెన్స్ వేదికగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, అధికారులతో కలిసి క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూ రు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబం ధించి మొత్తం 10 వేల 529 కొత్త చేయూత పింఛన్లు మంజూ రయ్యాయని, ఇందులో దివ్యాంగులకు 2 వేల 58, వితంతు వులకు 6 వేల 532, చేనేత కార్మికులకు 22, గీత కార్మికులకు 325, ఒంటరి మహిళలకు 1 వేయి 592 పింఛన్లు మంజూ రయ్యాయని తెలిపారు. క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1 వేయి 40 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించడం అభినం దనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3 వేల 500 ఇళ్లు మంజూరు చేయగా మొత్తం 5 వేల 500 ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 1 వేయి 800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి సందర్భంగా 2 లక్షల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు, రాబోయే 3 సంవత్సరాలలో మరో 2 లక్షల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించడం జరుగుతుందని, అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి. ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

రేకుర్తిలోరోడ్డును ఆక్రమించి నిర్మాణం...?

- మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం.. కార్పొరేటర్ కు తెలుసా...?





కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త కరీంనగర్ పట్టణంలో రేకుర్తి నుండి కొత్తపల్లి హైవే రోడ్ లో స్కూల్ దగ్గర్లో బిల్డింగ్ యజమాని ప్రభుత్వ కాలువ పక్కన పిల్లర్ తో నిర్మాణం, దగ్గర్లో ఒక అకాడమీ మరియు ప్రైవేట్ స్కూల్ ఉండటం.. 19వ డివిజన్ లొ అక్రమ నిర్మాణాలు,దర్జాగా పిల్లర్ లు వేసి నిర్మాణం, ఆపాలని కాలనీవాసులు ప్రభుత్వ అధికారు లను కోరుతున్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, స్థల హక్కులు, రోడ్డు హద్దులు, నీటి ప్రవాహ మార్గాలపై కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.రేకుర్తిలో గతంలోనూ అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వార్తలు, ఫిర్యాదులు వెలువడ్డాయి. కట్టడాలను ఆపాలని కోరుతున్నారు.

ముగిసిన నెట్ బాల్ పోటీలు..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 బాలుర, బాలికల నెట్ బాల్ పోటీలను మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో మంచిర్యాల జట్టు విజేతగా నిలవగా, ఆసిఫాబాద్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. బాలికల విభాగంలో ఆసిఫాబాద్ జట్టు విజేతగా నిలవగా, ఆదిలాబాద్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐ పర్స రమేష్, ఎస్.ఐ జి. నరేష్, సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ పర్సనల్ అశోక్, కరస్పాండెంట్ రాం వేణు చేతుల మీదుగా విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రమేష్, సింగరేణి అధికారి అశోక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోను రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్ కామారెడ్డి జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్, భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఏర్పడుతుందని ప్రజలు గత బిఆర్ఎస్ పార్టీని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని ఇప్పటినుండి భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా యువ నాయకులు కష్టపడి పనిచేసి రాబోయే కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజ్ నీస్, హరి ప్రతాప్ సింగ్, మైనార్టీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వసీం అక్రమ్, మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నేహాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజాసింగ్, ఉపాధ్యక్షులు నహీముద్దీన్ యూసుఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

41వ వార్డ్ లో లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం -- 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: 41వ వార్డ్ లో మంగళవారం నూతనంగా మంజూరైన 15 చేయూత పింఛన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ (మంజూరు పత్రాలను) లబ్ధిదారులకు 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాళ్ళ రాజమణి గణేష్ మాట్లాడుతూ..... 41వ వార్డ్ లోని పెన్షన్ అందని వారు ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ దశలవారీగా పెన్షన్ అందజేస్తాం అని తెలియజేయడం జరింగింది.41వ వార్డ్ లోని వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా మున్సిపల్ అధికారుల తరఫున నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ల లబ్ధిదారులు, వార్డ్ ఇంచార్జీ మనోజ్, తదితరులు పాల్గొన్నారు

మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

హక్కుల సాధన కోసం గ్రామగ్రామాన సమావేశాలు నిర్వహించాలి

ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు పిలుపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఈ నెల 21న నిర్వహించనున్న మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల్లో ముదిరాజ్ సోదరులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రెస్‌మీట్లు, సమావేశాలు ఏర్పాటు చేసి మత్స్యకారుల సమస్యలు, హక్కుల సాధనపై చర్చించాలని ఒక ప్రకటనలో కోరారు. గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల్లో ముదిరాజ్ సోదరులకు చేప పిల్లల పంపిణీ, ప్రభుత్వ సబ్సిడీలు, మత్స్యకార సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని గ్రామస్థాయి కమిటీలు పరిశీలించాలని సూచించారు. మత్స్యకారులుగా మనకు రావాల్సిన హక్కులు, ప్రభుత్వ పథకాలు, రాయితీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకో వాలని అన్నారు. రాష్ట్రస్థాయి పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి మత్స్యకారుల ఐక్యతను చాటాలని కోరారు.
ఈ నెల 21న మత్స్యకారుల దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించి, మన హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని



ముదిరాజ్ సోదరులకు కొరవి నర్సింలు విజ్ఞప్తి చేశారు.


జిల్లా ఆసుపత్రి ముందు కళ్లకు నల్లబ్యాడ్జీలతో కట్టుకొని నిరసన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కళ్లకు నల్లబ్యాడ్జీలతో కట్టుకొని నిరసన తెలిపిన ఆసుపత్రి కార్మికులు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు పి బాలరాజు మరియు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పందించకపోవడం సోచనీయమని ఆయన అన్నారు. టెండర్ల ప్రక్రియ అయిపోయిందా నాలుగు సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా 15600 పిఎఫ్ ఈఎస్ఐ పోగా కార్మికునికి 11000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మిగతా రూపాయలు కాంట్రాక్టర్ లు చేతిలోకి వెళ్ళిపోతున్నాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కార్మికులకి వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఈఎస్ఐ పిఎఫ్ ను పగడ్బందీగా అమలు చేయాలని వారన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి వేతనాలు పెంచలేదని ఇప్పటి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కార్మికులను కాంటాక్ట్ కార్మికులు కాకుండా ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని వారన్నారు లేని యెడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. నల్ల బట్టలతో కండ్లకు కట్టుకొని నిరసన ప్రభుత్వము కళ్ళు తెరుస్తలేదని కార్మికులను పట్టించుకోవడం లేదని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బాలరాజ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మరియు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా నాయకులు ఎండి రఫిక్ సునీత పద్మ రజిత సావిత్రి కవిత వెంకటమ్మ పర్వీనా




బేగం సుగుణ అఖిల శ్యామల ఏ రాజు నరసింహులు మమత దశరథ్ బాలరాజ్ నాని అజయ్ బీ లక్ష్మి సిహెచ్ పద్మ భాగ్యలక్ష్మి లావణ్య రాజలక్ష్మి కనక లక్ష్మి సంతోష్ అజయ్ సతీష్ ప్రవంతి జమున బాబు గణేష్ గంగాధర్ శ్యామల దయాకర్ అర్జున్ ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ శానిటేషన్ కార్మికులు పాల్గొని ధర్నా నిర్వహించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

చింతిస్తున్నాను - మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : నా ముందుమాట, నా తప్పులకు, మావోయిస్టు పార్టీ ఓటమికి సాధికారత కానే కాదు అని మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఖైరతాబాద్ లోని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో రెండు రోజుల క్రితం సీనియర్ జర్నలిస్ట్ దూడం మార్కండేయ ఆత్మకథను గెరిల్లా డైరీ పేరుతో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కవి, విశ్రాంత జిల్లా సెషన్స్ జడ్జి రాజేందర్ జింబో, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్‌రెడ్డి, టి.మోహన్ రావు, సీపీఐ (మావోయిస్టు) పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు తిపిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ తదితరులు పాల్గొన్నారు. రెండున్నర గంటల పాటు జరిగిన ప్రసంగంలో ఇరువై అయిదు నిమిషాల పాటు దేవ్ జీ మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి మార్కండేయ తన మిత్రుడని మావోయిస్టు నుండి జర్నలిజం వరకు సాగిన మార్కండేయ ప్రయాణం గురించి వివరించారు. పుస్తకానికి సంబంధించి ముందుమాటలో మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ, భూపతి తన అభిప్రాయాన్ని రాస్తారని తనకు తెలియదని పార్టీకి నష్టం చేసిన



వ్యక్తి అంటూ పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల పై స్పందించిన మల్లోజుల వేణుగోపాల్ రావు ప్రకటన విడుదల చేశారు. నా ముందుమాట, నా తప్పులకు, మావోయిస్టు పార్టీ ఓటమికి సాధికారత కానే కాదు అని సందేశాన్ని ప్రారంభించారు. 15 నవంబర్ నాడు గెరిల్లా డైరీ పుస్తకావిష్కరణ జరిగింది. అది దూడం మార్కండేయ ఆత్మకథ. జర్నలిస్టుగా మారిన మావోయిస్టు 17 సంవత్సరాల అనుభవాల మాలిక. కామ్రేడ్ మార్కండేయ నన్ను కోరిన వెంటనే నేను ఆ పుస్తకానికి ముందుమాట రాశాను. ముందుమాటలో నేను నాకు అర్థమైన పరిచయ వాక్యాలు రాశాను. అందులో ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా రాయడమో రచయిత అభిప్రాయాలను తు.చ. తప్పక సమర్థించడమో నేను చేయలేదు. నేను ఆ పుస్తకాన్ని పూర్తిగా చదివి నాకు అర్థమైన మేరకు పదాల పరిమితిని దృష్టిలో పెట్టుకొని పరిచయం రాశాను. దానిని తిపిరి తిరుపతి ఖండించడం అర్థరహితమైనది. అది ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా వుందనీ తను స్వీయాత్మకంగానే అయినప్పటికీ అలా మాట్లాడడం అసందర్భంగానే వుండింది. నేను నా తప్పులకు సాధికారత కోసం ఆ ముందుమాట రాశాననడం తిరుపతి తప్పుడు అవగాహనను తెలుపుతుంది. అది నా ఆత్మకథ కాదని ఆయనకు అర్థమై వుండాలి. మార్కండేయ ఆత్మకథలో నా తప్పులకు అంటే మరో మాటలో పార్టీ చేసిన తప్పులకు సాధికారత కోసం రాశాననడం ప్రాసంగికతను మరిచిపోయి మాట్లాడడమే అవుతుంది. బహుశా తాను కూడ తన ముందుమాటలో అలా రాసి



వుండడు అనుకుంటా. అది నా ఆత్మకథ అయితే, నా తప్పులకు జవాబులు వుంటాయనుకున్నా, సాధికారత కోసం రాశాననుకున్నా ఓ మేరకు ఎవరైనా ఆలోచించేవారు. కానీ, మరో ఒకరి ఆత్మకథలో విప్లవ ఓటమికి కారణాలను విప్లవ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాస్తాననుకుంటే అది ఊహాగానమే అవుతుంది. పుస్తక పరిచయంగా రాసిన ముందుమాటలో విప్లవోద్యమ ఓటమికి సంబంధించిన విషయాలో, ఇతరత్రా తిరుపతి గారు ఆలోచించుకునే విషయాలో ఎవరూ రాయలేరు. రాయకూడదు. అది అలాంటి రచన కాదు. కాబట్టి, తిరుపతి గారు నా ముందుమాటను ఖండించడానికి ఆ సభకు రావడం కాకుండా అతను అలాంటిదేదైనా చేయాలనుకుంటే ఇతరత్రా మార్గాల ద్వారా చేసి, ఆ సభలో మిగతా వక్తలందరిలాగే వ్యవహరించి వుండాల్సింది. రచయితను సైతం దోషిని చేయడం ఆయనలోని అప్రజాస్వామిక పోకడలను తెలియచేస్తున్నది. విప్లవోద్యమ ఓటమికి గల కారణాలను తప్పనిసరి చర్చించుకోవాలి. అందుకు పార్టీ రూపొందించిన దస్తావేజులు, సర్కులర్లు అనేకం వున్నాయి. మనతో పాటు ఇంకా అనేక మంది కామ్రేడ్స్ నేటికీ సజీవంగా ఇంకా వున్నారు. వారితో కలిసి వాటి ప్రాతిపదికన చేసుకోవలసిందే. కానీ, ఇలాంటి సందర్భాలలో ఆ విషయాలను ప్రస్తావించ కూడదనే నేను భావించాను. అదే సరైనది. చివరగా, తిరుపతి గారు ఆ సభా గౌరవాన్ని, మర్యాదలను పాటిస్తూ వ్యవహరించి వుండాల్సిం దని గుర్తు చేయాల్సి వస్తున్నందుకు చింతిస్తున్నాను..

రోడ్డు భద్రతపై అవగాహన.. హెల్మెట్లు అందజేసిన ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్

33 జిల్లాల్లో 33 రోజుల పాటు రోడ్ సేఫ్టీ యాత్ర.. అరుణ్ బత్తులకు ఘన స్వాగతం







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్‌కు చెందిన రోడ్ వారియర్ తెలంగాణ మిషన్ చేపట్టిన 33 జిల్లాల్లో 33 రోజుల ప్రయాణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా యాత్రను చేపట్టిన అరుణ్ బత్తుల మంగళవారం కామారెడ్డికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ ఆయనకు ఆహ్వానం పలికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిజాంసాగర్ చౌరస్తా వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణాల కంటే ప్రయాణం ముఖ్యం కాదని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు మర్యాదపూర్వకంగా హెల్మెట్లు అందజేశారు. అంతేకాకుండా గులాబీ పువ్వులు అందిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, కుటుంబ సభ్యుల కోసం క్షేమంగా ఇంటికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.రోడ్డు ప్రమాదా లను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

వానాకాలం (ఖరీఫ్) 2026-27 ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తేదీ 17.11.2026న వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై గౌరవ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌర సరఫరాల అధికారి (ణజూూ), జిల్లా మేనేజర్ (ఽ+ూజూజూ) స్టేట్ వారేహౌజ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

SIR రోల్ అబ్జర్వర్ దాసరి హరిచందనను కలిసిన

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ఉమ్మడి వరంగల్ జిల్లా ూ×= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) రోల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి దాసరి హరిచందనను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మంగళవారం హన్మకొండలోని హరిత హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

టికెజిటిఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

ప్రమాణ స్వీకారం చేయించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 17: ది ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ (టికెజిటిఎంఏ) కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం ఖమ్మంలో ఘనంగా వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మిక కుటుం బాలతో పాటు బంధువులు స్నేహితులతో కలసి మామిడి తోటలో ఒకరోజు ఆనందంగా గడిపారు. పిల్లలకు ఆటపాటలతో పాటు పెద్దలు తమ అసోసియేషన్ సంబంధించిన సమావేశాలు నిర్వహించి మన సమారాధనలో తమ తమ బాధలను మైమరచి ఆనందంగా గడిపారు.

టికెజిటిఎంఏ నూతన కార్యవర్గం
పన సమారాధన కార్యక్రమంలో భాగంగా జి ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ కమిటీ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా పాషా, ఉపాధ్యక్షుడిగా భద్రం, కోశాధికారిగా ఆకుల సైదులు, కార్యదర్శిగా జానీ పాషాలను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య సమన్వయకర్తలుగా గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, నూనావత్ కిషన్ లు వ్యవహరించారు ఈ కార్యక్రమానికి మార్కర్ అసోసియేషన్ సభ్యులు హాజరై నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేసి వారి యొక్క ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుంగూరు దయాకర్ రెడ్డి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కి తమ తరఫున అన్ని రకాలుగా అండదండలు ఉంటాయని నూతన నాయకత్వానికి హామీ ఇచ్చారు.

అర్హత ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

బిఆర్ఎస్ నాయకులు చామకూరి చిట్టి



తిరుమలయపాలెం, నీలగిరివార్త, నవంబర్ 17: అర్హత కలిగిన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు చామకూరి చిట్టి ఒక ప్రకటనలో అధికారులను కోరారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు.
గ్రామ శివారులోని పాపాయిగూడెం గ్రామంలో అనర్హులకు ఇల్లు మంజూరు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భూములు కలిగి ఆస్తులు కలిగినటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ వాస్తవానికి అన్ని అర్హతలు ఉన్న నిరుపేదలైనటువంటి వారిని విస్మరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలకు తావు ఉండదని గతంలో ఈ గ్రామానికి వచ్చిన కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఎంపీడీవో కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎలాంటి అక్ర మాలకు తావు ఉండదని ప్రజ లకు హామీ ఇచ్చి అమలులో మాత్రం అర్హత లేని వారికి ఇల్లు మంజూరు చేసి ఇంది రమ్మ ఇండ్ల పథకాన్ని అభాసపాలు చేస్తున్నారన్నారు.
ఇప్పటికైనా అధికారులు మేల్కొని అసలు సిసలైన నిరుపేదలకు మాత్రమే ఈ ఇండ్లు మంజూరు చేసి పేద లను ఆదుకోవాలని ఆయన కోరారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం.

ఆత్మకూరు మండల కేంద్రంలో నూతన చేయూత పెన్షన్లను పంపిణీ చేసిన.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్లో మండల పరిధిలోని వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు,నేత గీత కార్మికులకు నూతన చేయూత పెన్షన్ల మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,పింఛన్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ నూతన పింఛన్లు మం జూరు చేయడం సంతోషకరమని అన్నారు.కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

నవంబర్ 24లోగా జేఎన్ఎస్ స్టేడియంలో అన్ని పనులు పూర్తి చేయాలి.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో డిసెంబర్ 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అథ్లెటిక్స్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖేలో ఇండియా నోడల్ ఆఫీసర్ పవన్‌తో కలిసి స్టేడియంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఇతర అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1,500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, సాంకేతిక బృందాలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, మౌలిక సదుపాయా లను పకడ్బందీగా కల్పించాలని సూచించారు. స్టేడియం పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి చెత్త, పిచ్చిమొక్కలు, తొలగించాలని, నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశిం చారు.బల్దియా ఆధ్వర్యంలో చేపడుతున్న ఇంజనీ రింగ్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, స్టేడి యం ఆవరణలో పచ్చదనం పెంపొ ందించాలని హార్టికల్చర్ అధికారులకు సూచిం చారు. అవస రమైన ప్రాంతాల్లో తగినంత విద్యుత్ వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులను ఆదేశించారు. అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు స్టేడియాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేసి, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, విద్యుత్, హార్టికల్చర్‌కు సంబంధి ంచిన అన్ని పనులను నవంబర్ 24లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అనంతరం, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నేడు పంపిణీ చేయనున్న చేయూత పెన్షన్ల కార్యక్రమ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. వరంగల్‌లోని ఎల్‌బీన గర్ ఏ1 కన్వెన్షన్ హాల్‌లో మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ చేతుల మీదుగా నిర్వహించనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పిం చాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటన లో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజారెడ్డి, జిల్లా క్రీడల అధికారి ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, మాధవీలత, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, సంబంధిత పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, హార్టికల్చర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన.

వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ మంగళ వారం నాడు మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా పోలీస్ స్టేషన్‌లో నిర్వహి స్తున్న వివిధ రికార్డులను, పెండింగ్ కేసుల వివరాలను, కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించి పలు సూచనలు చేశారు.
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యమైన దర్యాప్తుతో కేసులను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పోలీస్ సిబ్బందికి సీపీ సూచించారు
ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పర్వతగిరి సీఐ ఆర్.సంతోష్ కుమార్, మామునూరు ఇన్‌స్పెక్టర్ ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పింఛన్దారులుకు మంజూరు పత్రాలు అందించిన.

మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ఖిల్లా వరంగల్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛ నూతన లబ్ధిదారులకు ఈరోజు మంగళవారం ఎల్బీనగర్లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి తూర్పు శాసనసభ్యులు కొండ సురేఖ జిల్లా అధికారులు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కూడా చైర్మన్ మాజీ కార్పొరేటర్స్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.ఈ సందర్భంగా 37 వ డివిజన్ పరిధిలోని వితంతు ఒంటరి మహిళ వృద్ధుల వికలాంగుల పెన్షన్లు 156 మంది నూతన లబ్ధిదారులకు స్థానిక మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పెన్షన్ దారులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టుగా అధికారంలో వచ్చినాక అందరికీ అర్హులకు పెన్షన్లు అందిస్తామని చెప్పిన మాట ప్రకారం ఈరోజు లబ్ధిదారులకు మంజూరు పత్రం అందించడం జరిగిందని అలాగే ఇంకా కొంతమంది డివిజన్లో ఉన్నారని వారిని కూడా సర్వే చేసి అర్హులందరికీ పెన్షన్లు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రవి బిల్ కలెక్టర్ పూర్ణచందర్ స్థానిక నాయకులు సంగారబోయిన చందర్ మైదం లత ప్రతాప్ లతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా గ్రంధాలయం లో కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను సన్మానించిన

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ .



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం వరంగల్ లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మీసాల ప్రకాష్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కవులకు కళాకారులకు వరంగల్ పుట్టినిల్లు. అన్నారు కవులకు సన్మానం చేయడం జరిగింది .పాఠకులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బుగ్గా రెడ్డి గారు, కవులు టాయ్యాల శ్రీధరాచార్యులు చెరుకుపల్లి శేషాచారి , కొండా యాదగిరి , కాసుల రమేష్ , చింతం నాగరాజు , వేముల నరేష్ బత్తిని సుధాకర్ , జోగు అంజయ్య, బ్రహ్మదేవర శారద, గుండు రవి మీరందరూ గొప్ప స్థాయిలు ఉన్నారు 20 మంది కవులకు సన్మానం చేయడం జరిగింది ఉన్నారుమరియు,సిబ్బంది అరుణ,లలిత, రజిత పాఠశాల ఉపాధ్యాయులు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ల పంపిణీకి సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లపై కమిషనర్ వెంకన్న క్షేత్రస్థాయి పరిశీలన.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. గ్రేటర్ వరంగల్ పరిధిలో వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి నిర్వహించనున్న చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ నెల 18వ తేదీ బుధవారం నిర్వహించనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల ఏర్పాట్లను మంగళవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఉదయం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 24 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 13 డివిజన్ల లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క), వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సభా వేదికలు, కుర్చీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు.
సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఉప కమిషనర్ బిర్రు శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, షహజాది బేగం, ఆర్ఐలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ మీ భవిష్యత్తుకు మార్గం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో విద్యార్థినుల కోసం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ఈరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డా . చిర్రా రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా శక్తి ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు ఉద్యోగ నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. అలాగే క్యాంపస్‌లోని లైబ్రరీ, సెమినార్ హాల్, హాస్టల్ తదితర సదుపాయాలు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ అవసర మైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా. సంకి నేని వెంకటయ్య గ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ఉద్యోగ నైపుణ్యాలు ఎంతో కీలకమని వివరించారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను గుర్తించి, నిరంతరం నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ద్వారా కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు ఉద్యోగానికి అవసరమైన ప్రాథమిక అంశాలపై అవగాహన పొందే మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శిక్షణలో చురుకుగా పాల్గొని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్‌చార్జ్ డా. కె. భాగ్యలక్ష్మి గారు, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాకేష్ ల్యాదల్ల, ట్రైనర్ అనిల్ ప్రణయ్ కుమార్, డాక్టర్ భవిత డాక్టర్ జోష్ణ డాక్టర్ సోమలింగం, డాక్టర్ సుజాత, డాక్టర్ పూజిత, డాక్టర్ విజయ, డాక్టర్ కవిత మరియు ఇతరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల బాధితుల అర్హుల జాబితాను కలెక్టర్ కు అందజేత



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 17: బీసీ,ఎస్సీ, ఎస్టీ –జేఏసీ ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలలుగా వెలుగుమట్ల మిగతా అర్హులకు వెలుగు మట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కొనసాగిన ఉద్యమ ఫలితంగా స్థానిక ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు ఉద్యమ ప్రతినిధులతో సుదీర్ఘ చర్చల అనంతరం జస్టిస్ చంద్ర కుమార్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూదాన వెలుగుమట్ల నిజనిర్ధారణ కమిటీ తయారుచేసిన అర్హుల లిస్టును పరిగణలోకి తీసుకుంటామని ఆ లిస్టును కలెక్టర్ గారికి అందించి సమగ్ర విచారణ జరిపి వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మిస్తామని మాట ఇచ్చిన పిమ్మట. ఈరోజు జేఏసీ బృందం కలెక్టర్ గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్ తెలంగాణ విఠల్ గారు మాట్లాడుతూ మేము తయారు చేసిన అర్హుల లిస్టును తక్షణమే ప్రకటించాలని.. ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా మీరు చూసుకోవాలని గతంలో జరిగి నట్లు మళ్లీ జరగడానికి వీలు లేదని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాం బాబు స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబడాలని అర్హుల విషయంలో ఏమాత్రం రాజకీయ జోక్యం ఉన్న మరో ఉద్యమాన్ని చేపడతామని. అధికారులు ఎలాంటి శక్తులకు స్థానం లేకుండా జాగ్రత్త పడాలని బాధితులే కమిటీగా ఏర్పడి చేసిన అర్హులను వారంలో ప్రకటించాలని కోరుతున్నా ము. తుమ్మల నాగేశ్వరరావు ఏమాత్రం జాప్యం చేసిన 29న రాహుల్ ఇల్లు ముట్టడి చేస్తామని ఇప్పటికే పిలిపి ఇవ్వటం జరిగింది. మరొక్కసారి దేశ స్థాయిలో మీ పరువును తీసుకోకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రముఖ న్యాయవాది వంజాకు ల లక్ష్మీ నారాయణ వెలుగుమట్ల భూదాన భూమిలో ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి వీలులేదని ఆ స్థలాన్ని పూర్తిగా అర్హులకే ఇవ్వాలని కోరుతున్నాం. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ కేతవరపు కృష్ణారావు తదిరులు పాల్గొన్నారు

సముద్రాల లక్ష్మి కృష్ణమూర్తి షష్టి పూర్తి సందర్భంగా పాఠశాలకి మైక్ సెట్ అందజేత..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..
వాసవి క్లబ్ మయూరి నగర్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున జిల్లాపరిషత్ పాఠశాల హైదర్ నగర్ యందు డిస్ట్రిక్105 ఎ గవర్నర్ సముద్రాల లక్ష్మి కృష్ణమూర్తి దంపతుల షష్టిపూర్తి మహోత్స వము పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాసవి క్లబ్ మయూరి నగర్ సభ్యుల సమక్షములో ఘనంగా నిర్వహించబడినది. ఈ సంధర్భంగా గవర్నర్ దంపతుల చేతుల మీదుగా పాఠశాలప్రధా నోపాధ్యాయులు కే.సాయి కుమార్ కి 15,000 రూపాయల మైక్ సెట్ వాసవి క్లబ్ మయూరి నగర్ ద్వారా అందజేయడం జరిగింది.
గవర్నర్ దంపతుల చేతుల మీదుగా 10 మంది మెరిట్ విద్యార్థులకు 5,000 రూపాయల విలువగల ఎడ్యుకేషనల్ కిట్ మరియు పేద విద్యార్థినికి 1,000 రూపాయల గ్రాసరీస్ అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి ప్రసంగిస్తూ పాఠశాలకు మరియు విద్యార్థులకు అవసరమైన వస్తువులను విరాళం గాఅందజేసినందుకు మయూరి నగర్ వాసవి క్లబ్ ను కార్యవర్గం సభ్యుల సేవలను అభినందించారు. గత సంవత్సర కాలం నుండి మయూరి నగర్ వాసవి క్లబ్ నిర్వహిస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వెలిచాల సదానం దం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సాయి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్లబ్ కార్యదర్శి రామమూర్తి , క్లబ్ ట్రెజరర్ బ్రహ్మప్రకా ష్, క్లబ్ జిల్లా ఇంచార్జి పచ్చిపులుసు దుర్గ శ్రీనివాస్ రావు, ఆర్ సి తిరపన్న, రీజియన్ కార్యదర్శి దేవరశెట్టి జగదీష్ కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల
పరిష్కారానికి కృషి చేపిస్తా.
డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ .




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ నగరంలోని పలు ఆటో యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ని మర్యాదపూర్వ కంగా కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు అందరూ మేము నష్టపోయాయి అని పలుమారు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాక గౌరవ సిఎం రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గొప్ప మనసుతో ఆలోచించి ఇందిరమ్మ టవర్ ఎలా ఐతే నిర్మాణం చేసి 75 శాతం సబ్సిడి ఇస్తున్నారో అదే తరహాలోనే వరంగల్ నగరంలోని అర్హులైన ఆటో కార్మికులకు ఇవ్వాలని కోరారు. అలాగే ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆటో కార్మికుల సమస్యలను సావధానంగా విన్న జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ , వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ నగరంలోని పలు ఆటో సంఘాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ మంత్రి మాటలను ఖండించిన.
కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. తుమ్మల నాగేశ్వరావు అగ్రికల్చర్ మంత్రి మంథని పత్రిక విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నెక్స్ట్ అధికారంలో రాదు ఎలెనో ఎఫెక్ట్ వల్ల. గత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ఇంప్లిమెంట్ చేసిన ప్రభుత్వం అధికారం కోల్పోయింది అని అప్పుడు తెలంగాణ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యేలు మనసులో ఉన్న మాటలను నేను తెలియజేస్తున్నాను 45 లక్షల మంది కొత్త పెన్షన్లు ఇవ్వడం జరిగింది ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా అధికారం కోల్పోయిన కోల్పోతుందని సీఎం రేవంత్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తుమ్మల అనడం తీవ్రంగా ఖండించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్రంగా ఖండించారు తుమ్మల నాగేశ్వరావు టిడిపిలో మంత్రిగా టిఆర్ఎస్ లో మంత్రిగా ఇప్పుడు కాంగ్రెస్ లో మంత్రిగా అన్ని పార్టీలో పనిచేసి ఇప్పుడు ఏ కొత్త పార్టీలో వెళ్లడానికి ఆలోచించి చేస్తున్నావు అని మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో నూతన చేయూత పెన్షన్ మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమం..
పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో నూతన చేయూత పెన్షన్ మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ , జోనల్ కమీషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి ఐఏఎస్ , తెలంగాణ యాదవ కురుమ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎం. రఘునాథ్ యాదవ్ , డిప్యూటీ కమీషనర్ ఇస్లావత్ నాయక్ , కార్పొరేటర్ హమీద్ పటేల్ ల తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేయూత పెన్షన్ లబ్దిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు.అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుడు కూడా పెన్షన్ కు దూరం కాకూడదనే ఉద్దేశంతో డివిజన్ లోని ప్రతి బస్తీ, కాలనీలో సర్వే చేయించి అర్హులైన వారందరికీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేది జర్నలిజమే
- జాతీయ జర్నలిజం దినోత్సవ వేడుకలో డబ్ల్యూజేఐ నేతలు
- జర్నలిజంలో 30 యేళ్ళ పాటు పని చేసిన యూనియన్ నేతలకు సన్మానం
- వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సభ్యులకు తేనేటి విందు



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 17: దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేది జర్నలిజమేనని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) నేతలు అన్నారు. జర్నలిస్టులు నిజాన్ని అన్వేషించి, దానిని వెలుగులోకి తెచ్చి ప్రజాస్వామ్యాన్ని బ్రతికి స్తున్నారని కొనియాడారు. జాతీయ జర్నలిజం దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మంలోని ఎన్నెస్పీ రామాలయం ఫంక్షన్ హాల్లో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ ఆధ్వర్యంలో సభ్యులకు తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జర్నలిజంలో 30 యేళ్ళ పాటు పని చేసిన సీనియర్ జర్నలిస్టులు ఎన్.ఎస్.రావు, కట్టెకోల చిన నరసయ్య, యెన్నెబోయిన శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఎం.ఏ అన్సార్ పాషా, సెఫీ యు జమ, గోగుల నారాయణ రావు, గంటెల ఆనంద్, ఏనిగండ్ల శ్రీనివాస రావులను ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం యూనియన్ తెలంగాణ కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్.రావు) మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాయితీ, సమగ్రత, తటస్థత, చట్టబద్ధత మరియు ప్రజలకు జవాబుదారీతనం వంటి సూత్రాలను పాటించి పని చేయాలని ఉద్బోధించారు. అప్పుడే అభ్యుదయ సామాజిక మార్పుకు దోహద పడిన వారమవుతామని చెప్పారు. అయితే, వృత్తిలో జర్నలిస్టులకు తగిన ఫలితం దక్కడం లేదన్నారు. చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు కనీస వేతనాలు దక్కేల చర్యలు చేపట్టాలని కోరారు. అనేక రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్లు ఇస్తున్నారని, తెలంగాణలో కూడా పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే, దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా వున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కోకన్వీనర్ యెన్నెబోయిన శ్రీనివాస రావు మాట్లాడుతూ నేడు జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతూ ఈ వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వాలు కూడా నిర్దిష్టమైన పథకాలేవీ అమలు చేయడం లేదన్నారు. మరో వైపు జర్నలిజం కత్తి మీద సాములా మారిందని, జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు ఎక్కువయ్యాయని చెప్పారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుందని, జర్నలిస్టులకు అన్నీ విధాలా రక్షణ కల్పించాలని కోరారు. అదే సందర్భంలో జర్నలిస్టులందరూ ఐక్యంగా దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఐక్యంగా వుంటేనే, సంక్షేమ పథకాలను సాధించడంతో పాటు దాడులను ఎదుర్కోగలమని అన్నారు. మరో జిల్లా కోకన్వీనర్ ఎం.ఏ అన్సార్ పాషా మాట్లాడుతూ ఎప్పుడూ బిజీగా వుండే జర్నలిస్టులకు అప్పుడప్పుడూ యూనియన్ ఆధ్వర్యంలో ఆట విడుపుగా ఆటా పాట వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు నాయకులు బొడ్డుపల్లి రవీందర్, పసుపులేటి ఉపేందర్, శ్రీనివాస చారి, వుల్లోజీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.


చేనేతకు జాతీయ గుర్తింపు.. అభినందన సభకు తరలిరండి
జాతీయస్థాయి బోర్డు డైరెక్టర్‌గా కర్నాటి వజ్రమ్మ ఎన్నిక ఘట్టుప్పలకు గర్వకారణం
19న, ఘట్టుప్పలలో సభ.. బీఆర్ఎస్ శ్రేణులకు, చేనేత కార్మికులకు కర్నాటి వెంకటేశం పిలుపు





గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 17: చేనేత రంగానికి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన కర్నాటి వజ్రమ్మ వెంకటేశం సాధించిన విజయాన్ని ఘనంగా జరుపుకునేందుకు ఈ నెల 19న ఘట్టుప్పలలో నిర్వహించనున్న అభినందన సభను విజయవంతం చేయాలని మాజీ ఆప్కో డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం కోరారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గట్టుపల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 19 న,గురువారం ఉదయం 10.30 గంటలకు మండల కేంద్రంలోని చౌరస్తాలో ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఘట్టుప్పల చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ-వెంకటేశం ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ (న్యూఢిల్లీ) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నిక కావడం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ పదవికి తొలిసారిగా ఎన్నిక కావడం చేనేత వర్గాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె విజయం ఘట్టుప్పలకే కాకుండా యావత్ తెలంగాణ చేనేత సమాజానికి గౌరవాన్ని తీసుకొచ్చిందన్నారు.ఈ అభినందన సభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరితోపాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేనేత కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని కర్నాటి వెంకటేశం పిలుపునిచ్చారు. చేనేత కార్మికులు, పద్మశాలి సంఘాల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, చేనేత అభిమానులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ చేనేత కీర్తిని జాతీయస్థాయికి చేర్చిన వజ్రమ్మకు ఘనంగా అభినందనలు తెలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ



బషీరాబాద్ 17 అక్టోబర్ మంగళవారం నీలగిరి వార్త

బషీరాబాద్ మండలానికి చెందిన దాదాపు 1,031 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గారితో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ

పెన్షన్ పథకంలో అవినీతికి తావులేదు.. ఎవరైనా (రాజకీయ నాయకులైన, అధికారులైన) పెన్షన్ ఇప్పిస్తామని డబ్బులు అడిగితే సహించేది లేదు అర్హతే ప్రామాణికంగా, ఎలాంటి అవినీతి, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేశాం

పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం తెరదించింది. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ వద్దకే వచ్చి పెన్షన్ మంజూరు పత్రాలను అందించడం ఎంతో సంతోషంగా ఉందిగత పదేళ్ల పాలనలో కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన ప్రజలకు ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం రాష్ట్రంలోని పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతో రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాం బషీరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాం

మండలంలోని రహదారులన్నింటినీ అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నాం గతంలో జూనియర్ కళాశాలకు జీవోలు ఇచ్చి వదిలేశారు. కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి తరగతులను ప్రారంభించాం. నేడు విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారుఈ నెల 19న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం

పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. గ్రామాల్లో పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నాంమహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. నూతన ఇళ్లలో దీపావళి పండుగ చేసుకున్నాం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఆదుకునే వారు లేని అభాగ్యులు ప్రభుత్వ సహాయం కోసం ఇబ్బందులు పడకూడదన్నదే మా సంకల్పం. తాండూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో =ణూ అనిత గారు, ూూజూ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.